# అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

- విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే టీచర్లపై కఠిన చర్యలు
- విద్యాభివృద్ధికి కృషి చేయాలి
- కలెక్టర్ సత్య శారద
- ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

వర్ధన్నపేట, అక్టోబర్ 25: ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సత్య శారద హెచ్చరించారు. మండలంలోని ఇల్లంద, కట్ర్యాల, వర్ధన్నపేట ఎంపీపీఎస్ ఊర్దూ, తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం ఆమె డీఈవో మామిడాల జ్ఞానేశ్వర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించారు. స్కూళ్లను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. అలాగే, ఉపాధ్యాయుల హాజరు పట్టికతోపాటు రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం కోసం వినియోగిస్తున్న బియ్యం, కూరగాయలు, వంట సామగ్రినితోపాటు నిర్వాహకులు తయారు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, నల్లాల ద్వారా వస్తున్న నీటిని స్వయంగా పరిశీలించి ఉపాధ్యాయులు, అధికారులకు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విధుల్లో టీచర్లు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. పిల్లల అభ్యసనా సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాత్రి సమయంలో గ్రామాలు, పట్టణాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఏమాత్రం ఇబ్బంది కలిగినా పోలీసులకు సహకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌సాగర్ పాల్గొన్నారు.

వర్ధన్నపేట పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్య శారద

సంగెం: కొత్తగూడెం పాఠశాలలో విద్యార్థితో బోర్డుపై రాయిస్తున్న కలెక్టర్ సత్య శారద

### పాఠశాలల ఆకస్మిక తనిఖీ

సంగెం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాపులకనపర్తి జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాల, కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. కాపులకనపర్తి హైస్కూల్‌లో ఫిర్యాదుల బాక్స్ హెచ్ఎం గదిలో ఉండడం చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదుల పెట్టెను ఓపెన్ చేయగా, అందులో మధ్యాహ్న భోజనం బాగా లేదని ఓ విద్యార్థి ఫిర్యాదు చీటీ రాసి వేశాడు. ఈ మేరకు ఆరా తీసిన కలెక్టర్ భోజన నిర్వాహకులను తొలగించాలని ఆదేశించారు. మరుగుదొడ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పీఎస్‌లో మన ఊరు-మనబడి పనులు పూర్తయిన తర్వాతే ఎన్‌వోసీ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం పాఠశాలలో నలుగురు విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా, తక్షణమే ఒకరిని డిప్యూటేషన్‌పై పంపించాలని డీఈవోను ఆదేశించారు. విద్యార్థిని బోర్డుపై ఇంగ్లిషులో రాయించారు. కలెక్టర్ వెంట డీఈవో జ్ఞానేశ్వర్ ఉన్నారు.

### పశు గణాంకాలను పక్కాగా నమోదు చేయాలి

ఖిలావరంగల్: జిల్లాలో పశు గణాంకాలను పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ సత్య శారద ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో పశు గణన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. నేటి నుంచి దేశవ్యాప్తంగా నాలుగు నెలలపాటు 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో 58 మంది పశు గణనకర్తలు, 24 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. 13 మండలాల్లోని 161 రెవెన్యూ గ్రామాలు, రెండు మున్సిపాలిటీల్లో పశుగణన నిర్వహించనున్నట్లు చెప్పారు. గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువుల సంఖ్యను లెక్కించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు సరఫరా చేస్తారన్నారు. ఆమె వెంట జిల్లా పశు సంరక్షక శాఖ ఏడీ డాక్టర్ బాలకృష్ణ, నోడల్ అధికారి బాలాజీ పాల్గొన్నారు.

### విద్యార్థులను ఎంపిక చేసుకోవాలి

తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా యువ టూరిజం క్లబ్‌ల ద్వారా విద్యార్థులను ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, యువ టూరిజం క్లబ్స్ ఎంపిక చేసి 2వ తరగతి నుంచి 4వ తరగతి వరకు, 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు, 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేట్ వరకు యువ టూరిజం క్లబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీఈవో జ్ఞానేశ్వర్, జడ్పీ సీఈవో రాందెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీఏవో అనురాధ, బీసీ సంక్షేమ అధికారి పుష్పలత పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటరు జాబితా తయారీపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, యూనియన్ సభ్యులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

## కోటలో వైద్య శిబిరం

ఖిలావరంగల్, అక్టోబర్ 25: పడమరకోటలో ప్రభుత్వ ఆయుర్వేద బోధానాస్పత్రి, అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల, వరంగల్ వయోవృద్ధుల సంక్షేమ సంస్థ సంయుక్తంగా శుక్రవారం శిబిరం ఏర్పాటు చేశాయి. మాజీ కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్, వయోవృద్ధుల సంక్షేమ సంస్థ అధ్యక్షుడు కొన్రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల సదానందం ప్రారంభించారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు నాగలక్ష్మి, శ్రీదేవి, శ్రవణ్, భరత్, శ్రీహర్ష, స్పందన, ఆయేషా, అంజలి, ఫార్మాసిస్టులు భాగ్యలక్ష్మి, రమేశ్, దయాకర్, పాషా, నీలా, లక్ష్మి పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ భూమిని కాపాడాలి'

నర్సంపేట, అక్టోబర్ 25: పట్టణంలోని సర్వే నంబర్ 702లో ఉన్న సుమారు రూ. 50 లక్షల విలువైన ప్రభుత్వ భూమిని రక్షించాలని వేముల కృష్ణప్రసాద్, అంకం బాబురావు కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం నర్సంపేట ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. 702 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిని మార్త రాజేందర్ తన భార్య పేరున రిజిస్ట్రేషన్ చేయించాడని ఆరోపించారు. అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

## 'లెక్చరర్ల రెగ్యులర్‌పై తీర్మానం చేయాలి'

నర్సంపేట, అక్టోబర్ 25: రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో 11 ఏళ్లుగా గెస్ట్ లెక్చరర్లుగా విధులు నిర్వర్తిస్తున్న అధ్యాపకులను రెగ్యులర్ చేసేవిధంగా ఉద్యోగ సంఘాల జేఏసీలో తీర్మానం చేయాలని రాష్ట్రంలోని ప్రధాన ఉద్యోగ సంఘాల నాయకులను ఒక ప్రకటనలో కోరారు. జేఏసీ నాయకులు గెస్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ప్రభుత్వం తమకు 12 నెలల వేతనంతో కూడిన ఉద్యోగ భద్రత కల్పిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించినా ఇప్పటి వరకు అమలు చేయలేదని పేర్కొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో గంజాయి పట్టివేత

ఖిలావరంగల్, అక్టోబర్ 25: వరంగల్ రైల్వేస్టేషన్‌లో శుక్రవారం గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వరంగల్ జీఆర్పీ సీఐ సురేందర్ తెలిపారు. రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం-2లో తనిఖీలు చేపట్టగా మహారాష్ట్రలోని కల్యాణ్‌కు చెందిన సిద్రం గోవింద్ జాదవ్ అలియాస్ రమేశ్(29) అనునామాస్పదంగా కనిపించాడు. అతడి వద్ద ఉన్న బ్యాగ్‌లను తనిఖీ చేయగా అందులో 10 కిలోల గంజాయి లభించింది. స్వాధీనం చేసుకొని రమేశ్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు.

## గుర్తుతెలియని మృతదేహం గుర్తింపు

మట్టెవాడ, అక్టోబర్ 25: మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు శుక్రవారం గుర్తించారు. జీడబ్ల్యూఎంసీ మీసేవ కేంద్రం సమీపంలో మృతదేహం ఉన్నట్లు మట్టెవాడ పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. వృద్ధుడికి సంబంధించి ఎలాంటి వివరాలు తెలియకపోవడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్స్ పోయినది

నేను అనగా వంచ రామ్ మోహన్ రెడ్డి S/o ఆదిరెడ్డి R/o. 23-6-85,సిగ్నేచర్ హోమ్స్, హంటర్ రోడ్,హనుమకొండ మనవి చేయునది,నేను దిని17-10-2024 రోజున అదాలత్ ప్రాంతంలో ఆటోలో ప్రయాణిస్తూ ఉండగా నాయిక్క భూమి డాక్యుమెంట్లు నెం. 3873/2011,3874/3011 గలవి పోయినవి,కావున ఇట్టి డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి పైన తెలిపిన నా అడ్రస్ లోగాని,కింద తెలిపిన ఫోను నంబరులో గాని సంప్రదించి అందచేయగలరు.
9866552186

CHANGE OF NAME

★I, VINOD KUMAR REDDY ALLAM (OLD NAME), R/o H.No.1-1-218/A/1, prashanthNagar,Waddepally, Hanamkonda Mdl,. Hanumakonda Dist.506004, Hereby I declare that,I have changed My Name to ALLAM VINOD REDDY (NEW NAME).
NTW-425

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
WGL-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## క్రెడిట్ కార్డు పేరుతో వల

### రెండు బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసిన కేటుగాళ్లు

పర్వతగిరి, అక్టోబర్ 25: క్రెడిట్ కార్డు పేరుతో వల వేసిన కేటుగాళ్లు.. ఓ యువకుడి రెండు బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు కాజేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కల్లెడ గ్రామానికి చెందిన ఓ యువకుడికి పంజాబ్ నేషనల్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నాయి. అతడి వాట్సాప్‌కు క్రెడిట్ కార్డు ఇస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెసేజ్ పంపించారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఆధార్‌కార్డు, పాన్‌కార్డును వాట్సాప్ ద్వారా తమకు పంపించాలని కోరారు. వారి మాటలను నమ్మిన యువకుడు అడిగిన సమాచారం అందించాడు. వెంటనే స్క్రీన్ మిర్రరింగ్ యాక్సెస్‌తో కూడిన ఏపీకే ఫైల్స్ యాప్‌కు పంపించారు. యువకుడు యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకున్న నిమిషాల్లోనే రెండు అకౌంట్లలోని రూ. 14,162లను సైబర్ నేరగాళ్లు కాజేశారు. వెంటనే బాధితుడు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1903కు కాల్ చేసి ఫిర్యాదు చేశాడు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి రూ. 7010, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి రూ. 7152 కాజేసారని బాధితుడు తెలిపారు. తెలియని వారికి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్సై ప్రవీణ్ సూచించారు.

పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షిస్తున్న డీసీఈబీ అధికారి కృష్ణమూర్తి

## ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

గిర్మాజీపేట, అక్టోబర్ 25: జిల్లాలో జరుగుతున్న సమ్మెట్ అసెస్‌మెంట్-1 పరీక్షా పత్రాలను త్వరగా మూల్యాంకనం చేసి, ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసేలా హెచ్ఎంలు కృషి చేయాలని డీసీఈబీ అధికారి గారె కృష్ణమూర్తి సూచించారు. శంభునిపేట, రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి, శుక్రవారం జరిగిన పరీక్షలను కృష్ణమూర్తి పరిశీలించారు. విద్యార్థులకు సబ్జెక్టులపై ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. సమయపాలన పాటించి విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు శారదాబాయి, రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## '18 శాతం తేమ ఉన్నా కొనుగోలు చేయాలి'

కాశీబుగ్గ, అక్టోబర్ 25: ఇటీవల రాష్ట్రంలో కురిసిన వర్షాల వల్ల పత్తిలో అధిక శాతం తేమ ఉందని, 18 శాతం వరకు కొనుగోలు చేయాలని తెలంగాణ కాటన్ అసోసియేషన్, వరంగల్ చాంబర్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రికి మెయిల్‌తోపాటు పోస్టు ద్వారా వినతిపత్రం అందజేశారు. అలాగే, కేంద్ర టెక్స్‌టైల్స్ కమిషనర్ రూప్ రాణి, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి మంత్రి గంగారపు కిషన్‌రెడ్డి, రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు ఈ-మెయిల్, కొరియర్ ద్వారా పంపినట్లు ఆయన తెలిపారు.

### తెరిచిన డైట్ కాంట్రాక్ట్ టెండర్లు

ఖిలావరంగల్, అక్టోబర్ 25: ఎంజీఎం దవాఖానలో పాత డైట్ కాంట్రాక్టు ఈ నెలాఖరుతో ముగియనుంది. దీంతో ప్రభుత్వం కొత్త డైట్ కాంట్రాక్టు కోసం టెండర్లను పిలించింది. శుక్రవారం వరంగల్ అదనపు కలెక్టర్ చాంబర్‌లో నూతన టెండర్లను తెరిచారు. తొలి రోజు టెక్నికల్ బిడ్లకు సంబంధించిన టెండర్‌ను ఓపెన్ చేసినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఫైనాన్షియల్ బిడ్లకు సంబంధించిన టెండర్ మంగళవారం తెరుస్తారని తెలిపారు. అయితే, అనర్హులు డైట్ టెండర్‌లో పాల్గొన్నారని, ప్రస్తుత టెండర్‌ను రద్దు చేసి పారదర్శకంగా నిర్వహించాలని కోరుతూ ప్రజా సంఘాలు ఎంజీఎం సూపరింటెండెంట్‌కు మురళికి వినతిపత్రం అందించారు.

### బీసీ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా మాధవశంకర్

నర్సంపేటరూరల్, అక్టోబర్ 25: బీసీ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా లక్నేపల్లికి చెందిన న్యాయవాది లింగాల మాధవశంకర్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా బూర్గు జలంధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా పాలడుగుల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా ప్రసాద్ ఎన్నికయ్యారు.

### 'వర్గీకరణపై కాంగ్రెస్ సర్కార్ వైఖరి తెలపాలి'

నల్లబెల్లి, అక్టోబర్ 25: ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ సర్కార్ వైఖరేంటో స్పష్టం చేయాలని దళితరత్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్ కోరారు. మండలకేంద్రంలోని జీపీ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొట్ల నరేశ్, పరికి కోర్నేల్, పోలెపాక అరుణ్, శ్యామ్, ప్రశాంత్, వినయ్ పాల్గొన్నారు.

### 27న ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆత్మీయ సభ

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 25: తెలంగాణ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించనున్నట్లు పరిషత్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ ఆవరణలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి సర్కారు పెద్దపీట

వర్ధన్నపేట, అక్టోబర్ 25: మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండలకేంద్రంలోని కోనారెడ్డి చెరువులో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి 1.40 లక్షల చేప పిల్లలను వదిలారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో గీత వృత్తిదారులకు ఎమ్మెల్యే నాగరాజు, మాజీ మేయర్ స్వర్ణ కాటమయ్య కిట్లను అందజేశారు. అలాగే, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు చెక్కులు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆంగోత్ అరుణ, మత్స్యశాఖ అధికారి నాగమణి, మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, మత్స్యసంఘం నాయకులు, గీత కార్మికులు, కల్యాణలక్ష్మి లబ్ధిదారులు, నాయకులు పాల్గొన్నారు.

చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే నాగరాజు

### ఆశ వర్కర్లది ప్రత్యేక స్థానం

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 25: ప్రభుత్వ వైద్య సేవల్లో ఆశ వర్కర్లకు ప్రత్యేక స్థానం ఉందని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. వరంగల్ ఐఎంఏ హాల్‌లో శుక్రవారం హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలితాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆశ కార్యకర్తలకు రిజిస్టర్లు అందజేశారు.

### పోలీసుల బైక్ ర్యాలీ

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 25: అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మామునూరు నాలుగో బెటాలియన్ పోలీసులు శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కమాండెంట్ బి.రాంప్రకాశ్ ముఖ్య అతిథిగా హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

గిర్మాజీపేట, అక్టోబర్ 25: పిల్లలకు పౌష్టికాహారం అందించచాలని, అప్పుడే వారిలో అసలైన ఎదుగుదల ఉంటుందని, దీనిపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ సూచించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి సమక్షంలో ఎస్ఎస్ఎఫ్‌పీపై జిల్లాలోని పీహెచ్‌సీల వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీ, ఆర్‌బీఎస్‌కే డాక్టర్స్, ఐసీడీఎస్ సీడీపీవోస్, సూపర్‌వైజర్లతో సమీక్షించారు. పోషకలోపంతో బాధపడుతున్న 4631 మంది పిల్లల అసెస్‌మెంట్‌తోపాటు వారికి అనుబంధ పోషకాహారాన్ని అందిస్తూ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి కావాల్సిన సదుపాయాలు, లోటుపాట్లపై అధికారులతో చర్చించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి ఎంసీహెచ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని డీఎంహెచ్‌వో ఆదేశించారు. డీడబ్ల్యూవో రాజమణి మాట్లాడుతూ ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలామృతం ప్లస్ అందించాలన్నారు. కో ఆర్డినేటర్ కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 75 శాతం ఆకలి పరీక్షలు, 50 శాతం ఆరోగ్య పరీక్షలు పూర్తయ్యాయని తెలిపారు.

## మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలి

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

గీసుగొండ, అక్టోబర్ 25: ప్రపంచమంతా టెక్నాలజీ వైపు పరుగులు తీస్తున్న సమయంలో ప్రజలు ఇంకా మూఢ నమ్మకాలను విశ్వసించడం అనాగరికమని తహసీల్దార్ రియాజుద్దీన్ అన్నారు. వరంగల్ 15వ డివిజన్ మొగిలిచెర్లలో గత మూడు నెలల్లో 45 మంది మరణించడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి కీడు సోకిందని భావించి ఈ నెల 23న గ్రామస్తులు కల్లాపి చల్లకుండా వనభోజనాలకు వెళ్లారు. దీనిపై కలెక్టర్ ఆరా తీశారు. ఆమె ఆదేశాల మేరకు శుక్రవారం అధికారుల బృందం గ్రామంలో పర్యటించి ప్రజలతో సమావేశం నిర్వహించింది. చనిపోయిన వారి వివరాలు సేకరించారు. వారిలో వృద్ధులు అధికంగా ఉండడంతోపాటు అనారోగ్య సమస్యలతో మరికొంత మంది మృతి చెందినట్లు తహసీల్దార్ తెలిపారు. ఆర్డీవో కృష్ణవేణి మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో కలుషిత నీరు సరఫరా అవుతుందని, మున్సిపల్ అధికారులు మరమ్మతులు చేయాలన్నారు. హెల్త్ క్యాంపులు నిర్వహించాలని పీహెచ్‌సీ వైద్యులను కోరారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి పల్లవి, ఎంపీడీవో ప్రభాకర్, ఆర్ఐ సాంబయ్య పాల్గొన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలి

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 25: కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాంట్రాక్టు లెక్చరర్స్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి.రాజన్న ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎండీ షరీఫ్ పాషా, కోశాధికారి గీత, సహాయ కార్యదర్శి ఎస్డీ షమీన పాల్గొన్నారు.

నూతన కమిటీ బాధ్యులు

## శ్రీభద్రకాళి పరపతి సంఘం నూతన కార్యవర్గం

కాశీబుగ్గ, అక్టోబర్ 25: కాశీబుగ్గలోని శ్రీభద్రకాళి పరపతి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుల్లపెల్లి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా గోగికార్ కిరణ్‌కుమార్, కోశాధికారిగా మాటేటి విద్యాసాగర్, సహాయ కార్యదర్శిగా సల్లా రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కౌన్సిలర్ దూపం సంపత్, గోరంట్ల మనోహర్, సిద్దోజు శ్రీనివాస్, ఇప్పలపల్లి శివాజీ, గుత్తికొండ నవీన్, దయ్యాల ప్రభాకర్, బండారి శ్రీనివాస్, గుర్రపు సత్యనారాయణ, గుల్లపెల్లి సాంబశివుడు, తేలి పున్నమ్‌చందర్, ములుక సురేశ్, కానుగంటి ప్రభాకర్, కే రాజు పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, అక్టోబర్ 25: జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్(పరీక్షలు)గా అదనపు విధులు నిర్వర్తించేందుకు వరంగల్, ఖిలావరంగల్ మండలాల్లో పని చేస్తున్న ఆసక్తిగల సీనియర్ గెజిటెడ్ గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో జ్ఞానేశ్వర్ తెలిపారు. అదనపు బాధ్యతలు తమ సాధారణ విధులతో పాటు నిర్వర్తించాల్సి ఉంటుందని, ఎలాంటి జీతభత్యాలు ఉండవన్నారు. ఆసక్తిగలవారు ఈ నెల 29 సాయంత్రం 5 గంటల్లోగా దరఖాస్తులు అందించాలని డీఈవో కోరారు.

### 'చిచ్చు పెడుతున్న బీజేపీ'

చెన్నారావుపేట, అక్టోబర్ 25: దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ మతం పేరుతో చిచ్చు పెడుతోందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు విమర్శించారు. ఉప్పరపల్లిలో శుక్రవారం నిర్వహించిన పార్టీ మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సమ్మయ్య, నమిండ్ల స్వామి, మాదాసి యాకూబ్, మండల సభ్యులు శారద, చింతకింది వెంకన్న, రాజు, సాంబయ్య, బాబు, సతీశ్ పాల్గొన్నారు.

### ఎంబీఏ కోర్సులో చేరాలి

పోచమ్మమైదాన్, అక్టోబర్ 25: సీకేఎం కళాశాలలో ఎంబీఏ కోర్సును విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్‌రావు సూచించారు. కాలేజీలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ 